**జానపద నవలా సామ్రాట్**
**దాసరి సుబ్రహ్మణ్యం**
**స్మృతి సంచిక**



**రచన**
**ఇంటింటిపత్రిక**

# వెన్నెల -

వయసు తారతమ్యాలు లేకుండా ఆబాలగోపాలాన్నీ ఆనందపరవశుల్నిచేసి మానసోల్లాసం కలిగించే అద్భుత ఔషధం! అలాంటిదే - **చందమామ**

కానీ -

వెన్నెల గుర్తుకు రాగానే మనసులో తళుక్కున మెరిసేవి .....

- 'రావోయి చందమామా...', 'లాహిరి లాహిరిలో...', 'అలిగినవేళనే చూడాలి...' లాంటి విజయా వారి పాటల దృశ్యమాలికలు!

- 'నా అక్షరాలు వెన్నెల్లో ఆడుకునే అందమైన ఆడపిల్లలు
కన్నీటి జడులలో తడిసిన దయాపారావతాలు...' - అనే కవికుల తిలకుడి కవితాక్షరాలు!

విజయా వారి చలనచిత్రాలూ, దేవరకొండ బాలగంగాధర తిలక్ కవిత్వమూ సంపూర్ణంగా రసగుళికలే అయినా ఎందరికో ఇవి మాత్రం చటుక్కున గుర్తొస్తుంటాయి.

అలాగే -

'చందమామ'లో ప్రతి పేజీ అపురూపమే అయినా అన్నింటికన్నా మన మనసులను దోచింది రంగుల బొమ్మల సీరియల్స్! వాటి రూపకర్తలైన రచయితా, చిత్రకారుడూనూ!

ఇన్నేళ్లుగా మరో సీరియల్ వస్తుందనుకుంటున్న మన ఎదురు చూపులకు యవనిక దించుతూ ఆ రచయిత శ్రీ దాసరి సుబ్రహ్మణ్యంగారు ఇటీవలే తమ పూర్వ సహచరుల చెంతకు వెళ్లిపోయారు కదా!

అందుకే శ్రీ దాసరి సుబ్రహ్మణ్యంగారినీ, వారి అపురూప సీరియల్స్‌నీ, స'చిత్ర'ంగా, గుర్తుచేసుకుంటూ 30 మంది అభిమానుల రచనలతోనూ, 309 ఛాయా-'చిత్రా' చిత్రాలతోనూ 'రచన' ప్రత్యేక సంచికను రూపొందించడం జరిగింది.

1/4 డెమి సైజు : 244 పేజీలు : వెల : రు.50/- మాత్రమే!

ఈ సంచిక ప్రతులు కావలసిన వారు ఏప్రిల్ 25వ తేదీలోగా తమకు కావలసిన ప్రతులకు సరిపడా సొమ్మును పంపితే మే, 2వ తేదీన పోస్టు ద్వారా పంపబడుతవి.

All payments to be made only in favour of "RACHANA" through DD/MO payable at "HYDERABAD" and sent to the Editor, RACHANA Monthly, H.No. 1-9-286/2/P, Vidyanagar, HYDERABAD - 500 044. Ph: 040 - 27071500

email : rachanapatrika@gmail.com     Visit us at : www.rachana.net





***1st Row :–*** Gudiseva Subbalakshmamma, Gudiseva Haremma, Dasari Venkata Narasamma, Sukhavasi Seshamma,

***2nd Row :–*** Gudiseva Narasimhamurty, Dasari Venkateswarlu alias Eswara Prabhu, Dasari Subrahmanyam.

***Sitting :–*** Dasari Ramamma.

***Re Copy :*** MATHA STUDIOS, VIJAYAWADA-2 19-10-1982 ***Photo :*** P. KOTAIAH CHIRALA 19-9-1931

**తొలి ఆధునిక తెలుగు కథ శత వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా**

# దీపావళి కథల పోటీ!

## రు. 15,000/- + 6,000/- బహుమతులు!

**తె**లుగు కథ శతవార్షికోత్సవాలు గత సంవత్సర కాలంలో ఎందరో ఎన్నో విధాలుగా తమకు తోచిన రీతిలో అంగరంగ వైభోగంగా నిర్వహించారు. పరిమితుల మేరకు 'రచన' కూడా ఆ దిశగా అడుగులు వేసింది. అంతటితో ఆగిపోకుండా భవిష్యత్తులో కూడా ఆ వరవడిని కొనసాగించాలనే తపనతో ఉంది.

### *అందులో భాగమే ఈ ప్రత్యేక కథల పోటీ!*

తెలుగు కథాసాహిత్యాన్ని సుసంపన్నం చేయబూనిన ప్రయత్నాలలో ఇది మరొక ముందడుగు కాగలదు. తగినంత సమయం ఇవ్వబడింది కాబట్టి కథకులందరూ ఇతోధికంగా - స్వేచ్ఛగా - కృషి సల్పి ఈ పోటీ ద్వారా మరిన్ని గొప్ప కథలను తెలుగు పాఠకులకు అందించాలన్నది మా అభిలాష!

*కథల పోటీకి సూచనలు :*

- ***కథావస్తువుని బట్టి కథ నిడివి కాబట్టి పేజీల పరిమితి లేదు.***
  *అలాగని నవలికలుగా రూపాంతరం చెందిన కథలను, సామాన్య నిడివిగల కథలను పోటీకి పంపరాదు.*
- ***రు. 3,000/- చొప్పున ఐదు కథలకు సమాన బహుమతులు.***
  ***వాటిలో మొదటి మూడు కథలకు రు. 3,000/-; రు. 2,000/-; రు. 1,000/- చొప్పున ప్రత్యేక బహుమతులు.***
- *కథావస్తువు ఏదైనా కావచ్చు. సమకాలీన జీవితాన్ని, మానవత్వపు విలువల్ని ప్రస్ఫుటింపజేసేవిగా ఉండాలన్నది మా అభిమతం. అలాగని కథలు కేవలం సీరియస్‌గా రాయబడాలన్నది కొలమానం కారాదు. విలువల్ని విడనాడకుండా ఆహ్లాదకరంగానూ రాయవీలుంటుంది గదా!*
- *బహుమతి పొందిన కథలు కాక, మా పరిధుల మేరకు, ప్రచురణార్హం అనుకున్న కథలు 'రచన'లో సాధారణ ప్రచురణకు అంగీకరింపబడతాయి. వాటికి ఎలాంటి నగదు పారితోషికమూ ఉండదు.*
- *అను ; ఐలీప్ ; లేఖిని; యునికోడ్ ; విజన్ - చిత్ర, మేఘన ; బరహా; శ్రీలిపి లలో టైపు చేసిన వారు సాఫ్ట్ కాపీలు సిడిలలో పంపవచ్చు - కాని హార్డ్ కాపీలు కూడా తప్పనిసరిగా పంపాలి.*
- *తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవర్లను జత చేసిన కథలు మాత్రమే, ప్రచురణకు అంగీకరింపబడని సందర్భంలో, తిప్పిపంపడం జరుగుతుంది.*
- *బహుమతుల నిర్ణయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.*
- *పోటీ ఫలితాలు, బహుమతులు అందజేస్తున్నవారి వివరాలు దీపావళి (నవంబర్) సంచికలో.*

*కథలు పంపాల్సిన చిరునామా :*

'రచన' ఇంటింటి పత్రిక, **1-9-286/2/P**, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్- **500 044**.

**కథలు అందాల్సిన చివరి తేదీ : 10 జూలై, 2010**

సంపుటి : 10
సంచికలు : 1-2
మే : 2010

రచన ఇంటింటిపత్రిక

209-210

పేజీలు : 244
వెల : రూ. 50/-

ముఖచిత్రం : **దాసరి సుబ్రహ్మణ్యంగారి జ్వాలాద్వీపంలో హాలీవుడ్** చిత్రకారులు : చిత్రా మరియు అన్వర్

చిరునామా : 1-9-286/2/పి ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com :: www.rachana.net*

సంపాదకీయం..... 5

**జానపద నవలా సామ్రాట్ దాసరి సుబ్రహ్మణ్యంగారికి నివాళులర్పించిన వారు**

- వై. శేషతల్పశాయి ... 28,91,150,205
- కె. రాజశేఖర రాజు ...30,115, 176,196,218,220,236
- ప్రశాంత్ ములేకర్ ... 33
- అంగేరి బాలసుబ్రహ్మణ్యం ... 34
- యండమూరి వీరేంద్రనాథ్ ... 36
- దాసరి వెంకటరమణ ... 37,182
- డా. వెలగా వెంకటప్పయ్య ... 50
- వసుంధర ... 52
- జొన్నలగడ్డ మార్కండేయులు ... 55
- వేమూరి సత్యనారాయణ ... 56
- కొడవటిగంటి రోహిణీప్రసాద్ ... 57,182
- ఆచార్య రామవరపు గణేశ్వరరావు ... 64
- మట్టెగుంట వెంకట అప్పారావు (సురేఖ) ... 67
- చౌక్కాపు వెంకటరమణ ... 69
- మాచిరాజు కామేశ్వరరావు ... 77
- డా. గంగిశెట్టి శివకుమార్ ... 80
- ఫణికుమార్ ... 81
- బి.కె. ఈశ్వర్ ... 88
- శివరామప్రసాదు కప్పగంతు ... 101,108, 137,236,243
- లక్ష్మీగాయత్రి ... 103,173
- వాసిరెడ్డి నారాయణరావు ... 128
- త్రివిక్రమ్ ... 140
- 'వేణువు' ... 154
- సుజాత ... 164
- ఎం.వి.వి. సత్యనారాయణ ... 177
- సుధామ ... 205

**కథలు**

అనగనగా ఒక మంచి కథ :: అంతా కనికట్టు
- దాసరి సుబ్రహ్మణ్యం ... 199
కథాపీఠం కథ :: ఉరి - సనపల నాగరాజు ... 22

**శీర్షికలు**

ఉత్తరరచన ... 6
పజిలింగ్ పజిల్ - 209
నిర్వహణ : సుధామ ... 8
సాహితీవైద్యం - వసుంధర ... 208
రచనాసమీక్ష - సుధామ ... 241

**సీరియల్ రచనలు**

ఉల్లాసంగా....ఉత్సాహంగా....
- వసుంధర 12
నా రేడియో అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 19
అమెరి'కాకమ్మ'కబుర్లు (నేనూ, రాకుమారీ.....)
- వంగూరి చిట్టెన్ రాజు 215

**బొమ్మల కథ**

రాతికత్తి
కథ : వై.రాంబాబు & శాయి
బొమ్మలు : చంద్ర ...228

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

***సంపాదకుడు***
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

*The Only Magazine Administered by Writers*

వెన్నెల -

వయసు తారతమ్యాలు లేకుండా ఆబాలగోపాలాన్నీ ఆనందపరవశుల్నిచేసి మానసోల్లాసం కలిగించే అద్భుత ఔషధం!

ఆలాంటిదే - **చందమామ**

కానీ -

వెన్నెల గుర్తుకు రాగానే మనసులో తళుక్కున మెరిసేవి

- 'రావోయి చందమామా...', 'లాహిరి లాహిరిలో...', 'అలిగినవేళనె చూడాలి...' లాంటి విజయా వారి పాటల దృశ్యమాలికలు!

- 'నా అక్షరాలు వెన్నెల్లో ఆడుకునే అందమైన ఆడపిల్లలు
కన్నీటి జడులలో తడిసిన దయాపారావతాలు...' - అనే కవికుల తిలకుడి కవితాక్షరాలు!

విజయా వారి చలనచిత్రాలూ, దేవరకొండ బాలగంగాధర తిలక్ కవిత్వమూ సంపూర్ణంగా రసగుళికలే అయినా ఎందరికో ఇవి మాత్రమే చటుక్కున గుర్తొస్తుంటాయి.

అలాగే -

**'చందమామ'**లో ప్రతి పేజీ అపురూపమే అయినా అన్నింటికన్నా మన మనసులను దోచింది రంగుల బొమ్మల సీరియల్స్! వాటి సృష్టి కారకులైన రచయితా, చిత్రకారుడూనూ!

ఇన్నేళ్లుగా మరో సీరియల్ వస్తుందనుకుంటున్న మన ఎదురు చూపులకు యవనిక దించుతూ ఆ రచయిత శ్రీ దాసరి సుబ్రహ్మణ్యంగారు ఇటీవలే చిత్రాగారినీ, తదితర పూర్వ సహచరులనూ కలిసేందుకు వారి చెంతకు వెళ్లిపోయేరు కదా!



అందుకే ఆ 'అక్షర-రూప' కర్తలనూ, వారి అపురూప సీరియల్స్‌నీ, స'చిత్ర'ంగా, గుర్తుచేసుకుంటూ 30 మంది అభిమానుల రచనలతోనూ, 315 ఛాయా-'చిత్ర' చిత్రాలతోనూ రూపొందించిన ఈ 'రచన' ప్రత్యేక సంచికను వారిరువురి దివ్యస్మృతికి **'అంకితం'** చేస్తున్నాం!

శాయి

**209-210**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!



పుస్తకాలు పంపినం దుకు చాలా ఆశ్చర్యం వేసింది.

పుస్తకాలు నిజంగా చాలా బాగున్నాయి. చిన్న చిన్న శీర్షికల ద్వారా పిల్లలకు మంచి అలవాట్లు నేర్పడం బాగుంది. అలాగే ఆ రోజుల్లోనే అంకెలతో, ఇంగ్లీషు అక్షరాలతో తెలుగులో లేఖ వ్రాయడం (6నూతుల ద్రౌ10 వ్రాసిన లేఖ), గీతలతో, సున్నాలతో బొమ్మలు గీయడం నేర్పడం, గమ్మత్తు బొమ్మలు (ఒకవైపు నుండి చూస్తే ఒక లాగ, మరోవైపు నుండి చూస్తే మరో లాగ) – అలాగే ఒక తల నాలుగు ఆవులు, ఒక తల నాలుగు చేపలు, రెండు తలలు,

ఫిబ్రవరిలో నేను మీకు ఫోన్ ద్వారా 'బాల' సంపుటి కొరకు ఎం.ఒ. చేస్తున్నానని చెప్పగానే వెంటనే రిజిస్టర్డ్ పోస్టులో పుస్తకాలు పంపారు. ఐదు రోజులలో పుస్తకాలు మాకు అందాయి. ఎం.ఒ. అందకుండానే

Statement about ownership and other particulars about Rachana Entinti Patrika

**FORM - IV (SEE RULE - 8)**

| | | |
|---|---|---|
| Place of Publication | : | Hyderabad |
| Periodicity of Publication | : | Monthly |
| Printers Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Publisher's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Editor's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Names and Address of Individuals who own the News Papers and Partners or share holders holding more than one percent of the total capital. | : | Y.V.S.R.S. Sai<br>1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |

I, Y.V.S.R.S. Sai, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-

Date : 01-03-2010 Signature of the Publisher.

# ఉత్తరం రచన



రెండు మొండాలతో నలుగురు పిల్లలు – ఎంతో ఆకట్టుకొన్నాయి. వీటన్నింటిని మా తరానికి అందజేసినందుకు మీకు కృతజ్ఞతలు.

మీరు 'బాల'(నాలుగు భాగాల సంపుటి) మొదటి పుస్తకంలో 'ఈ బాల బుక్కు నాది' అని వ్రాసి క్రింద పేరు వ్రాసుకోవడానికి స్టిక్కర్ ఇచ్చారు. ఇప్పుడే తెలుగు వ్రాయను, చదవను నేర్చుకొంటున్న మా అమ్మాయి ఎంతో ఆనందంతో తన పేరు వ్రాసికొని **'ఈ బాల నాది'** అంటూ సంబరపడిపోయింది.

అలాగే ఈ ***'బాల విహంగ వీక్షణ సంపుటి' (1945 – 1959)*** లోని నాలుగు పుస్తకాలలోనూ 'రచన మార్కు' బుక్ మార్కర్ ఉండటం ఎంతో సౌకర్యవంతంగా ఉండటమేగాక, పుస్తకం తీసిన ప్రతిసారీ 'రచన'ను తలచుకోవటం, 'రచన' ద్వారా ఈ పుస్తకాలు సమకూర్చుకోగలిగినందుకు ఆనందించడం జరుగుతోంది.

ఇన్ని మంచి పనులు ('రచన' పత్రిక నిర్వహణ, 'వాహిని బుక్ ట్రస్ట్' ద్వారా పుస్తక ప్రచురణ) నిర్వహిస్తున్న మీకు మంచి ఆరోగ్యం కలగాలని ప్రార్థిస్తున్నాను.

–మనోజ్ఞ (మహాడ్ – మహారాష్ట్ర)

❖

రచన సంపాదకులకి

వరసగా ఇద్దరు మిత్రులకి రాచకొండ రచనా పురస్కారం లభించడంతో ఈ లేఖ రాయాలనిపించింది. రామకోటి గారూ, డి. వెంకట్రామయ్య గారూ సహృదయులూ, పురస్కారానికి అర్హులూనూ.

నేనూ, ఎన్నెస్ (ప్రకాశ రావు), బిటి (రామానుజం), రాచకొండ నారాయణ మూర్తి రామకోటిగారి ఇంటికి పోయే వాళ్లం. మమ్మల్ని చూస్తూనే పనంతా పక్కన పెట్టి మమ్మల్ని ఆదరంగా ఆహ్వానించి కబుర్లలోకి దిగే వారు. ఎందరో రచయితల గురించి చర్చించుకునే వాళ్ళం. అందులో రాచకొండ వారు కూడానూ.

డి. వెంకట్రామయ్య గారు ఆ గ్రూపులో చంద్ర, రాజా రామ మొహనరావు, శ్రీపతి లాగే మొదటి పరిచయంలోనే ప్రాణ మిత్రుడి లాగ ఆదరించేరు. ఆయన ముఖంలో ఒక చల్లని వెలుగు కనిపించేది. ఆయన్ని కలియక ముందు కూడా నేను ఆయన అభిమానిని. వార్తలు చదువుతున్నది డీ వెంకట్రామయ్య అన్న గొంతుకకి అభిమానిని.

ఇద్దరూ ఎన్నో కధలు రాసేరు. వాటి విలువ పురస్కారమే చెప్తోంది.

ఇద్దరికీ అభినందనలు.

మరువాడ రాజేశ్వర రావు (అమెరికా)

## మంచి కథల రామకోటి మరిలేరు



**రా**మకోటిగారు వెళ్ళిపోయారు. ఎన్నో మంచి కథలు – విలక్షణమైన రీతిలో సలక్షణమైన కథలు, సత్ప్రయోజనం గల కథలూ రాసిన ఎమ్. రామకోటిగారు మార్చి అయిదో తేదీ రాత్రి ఆకస్మికంగా మరణించారు. విశాఖపట్నంలో సీనియర్ రైటర్గా, సీనియర్ అడ్వొకేట్గా అందరికీ తెలిసిన రామకోటిగారు నిన్నమొన్నటి దాకా (ఆయన రాసిన చివరి ఒకటి రెండు కథల్లో ఒకటి – 'పూలరెమ్మ' కథను ఫిబ్రవరి సంచికలో 'రచన' ప్రచురించింది) కథలు రాస్తూనే వున్నారు; కోర్టుకి వెళ్తూనే వున్నారు. దాదాపు ఎనభయ్యేళ్ళ(1931లో పుట్టారు)వయసులో కూడా తన వృత్తినీ, ప్రవృత్తినీ (రచనా వ్యాసంగం) ఆయన విస్మరించలేదు; విరమించలేదు.

'కథలు రాయటమంటే వూరికే రామకోటి రాసినట్టు రాయటం కాదు... రామకోటి గారు రాసినట్టు రాయాలి....' అని విశాఖపట్నంలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ వున్న కొత్త రచయితలకి పాతవాళ్ళు పాఠం చెప్పేవారట! ఈ మాటలో కొంత అతిశయోక్తి వుంటే వుండొచ్చుగాని, – రామకోటిగారిలా రాయగలిగితే మటుకు – అలా రాసినవాడు కాలరెత్తుకు తొరగొచ్చు; అతగాడికి చెయ్యి తిరిగినట్టేనని మనం అనుకోవచ్చు.

ఎందుకంటే కథలోనూ, కథనంలోనూ కూడా రామకోటిగారు ప్రదర్శించిన ప్రతిభాసామర్థ్యాలు సామన్యమైనవి కావు. సమాజ శ్రేయస్సునీ, సామాన్య ప్రజల హితాన్నీ కాంక్షించే కథలే ('శకటిక' గుర్తులేదా!?) ఆయనెక్కువగా రాశారు.

అపారమైన అనుభవమూ, ఎంతో పేరూ సంపాదించిన తర్వాత కూడా – ఎక్కడ ఏ రచయిత ఏ మంచి కథ రాసినా రామకోటిగారు ఆనందించేవారు. పాతవాళ్ళు, కొత్తవాళ్ళు అన్న భేదం లేకుండా ఎన్నోచోట్ల ఎంతోమంది రచయితలతో ఆయనకు స్నేహసంబంధాలుండేవి.

అటువంటి మంచి రచయిత, మంచి మనిషి – రామకోటిగారి ఆకస్మిక మరణం పట్ల 'రచన' తన సంతాపం ప్రకటిస్తోంది. 'రచన'కీ, రామకోటిగారికీ మిత్రులైన మరెందరో రచయితలు కూడా ఈ పత్రిక ద్వారా తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు – తమ నివాళులర్పిస్తున్నారు.

– సంపాదకుడు

# నివాళి

## జానపద నవలా సామ్రాట్



# దాసరి సుబ్రహ్మణ్యం

(జననం : 25-10-1922 :: మరణం : 27-01-2010)

# కొన్ని గుర్తులు, జ్ఞాపకాలు, ఆలోచనలు...

హఠాత్తుగా ముందు నడుస్తున్న భల్లూకరాయుడు ఆగి, తన అరచేతిలో వున్న మణిని గట్టిగా గుప్పెటలో బిగించి, దాన్ని నేలబారుగా నాలుగైదుసార్లు వూపాడు. ఆ వెంటనే భూమి బద్దలవుతున్నట్టు పెద్ద ధ్వని అయింది. చూస్తూండగానే భల్లూకరాయుడి పాదాల దగ్గిర భూమి విచ్చినట్టయి, అందులో నుంచి కళ్ళను మిరుమిట్లు కొలిపేలా వెలుగు పైకి వచ్చింది.

బిలం మధ్యలో ఒక పెద్ద అగాధం. అందులోనుంచి పట్టపగలులా వెలుగు!

ఉగ్రదత్తుడూ, అతడి వెంట వున్నవాళ్ళూ మెట్లుదిగి, సమతలంగా వున్న ప్రదేశాన్ని చేరారు. ఆ ప్రదేశానికి చుట్టూ వున్న గోడలలో తాపడం చేసిన మణుల నుంచి దేదీప్యమానంగా కాంతి వస్తున్నది.

అదుగో! –

అలాంటి దేదీప్యమానమైన కాంతిని వెదజల్లుతాయి దాసరి గారి సీరియల్స్! ఆ మణులను విలక్షణంగా పేర్చిన 'దాసరి – చిత్ర' జంటకు తెలుగువారు తరతరాలుగా ముగ్ధులౌతూ జేజేలు పలుకుతున్న వైనం అందరూ ఎరిగినదే! రాబోయే మరికొన్ని



తరాలలకూ ఈ వారసత్వ సంపద లభిస్తూనే ఉంటుందన్నది నిస్సందేహ సత్యం!

తెలుగు, హిందీ భాషలలో జానపద పౌరాణిక చిత్రాలు చూస్తున్నప్పుడు 'చందమామ'లోని సీరియల్స్ కళ్ళముందు మెదలడం సహజం! ఆహార్యం, పాత్రల రూపురేఖలు, సెట్టింగ్స్ – అన్నీ మనకు చిన్నప్పుడు సుపరిచితాలేనన్న భావన! ఇటీవల 'అవతార్' సినిమా ప్రోమోలు చూసినప్పుడు 'జ్వాలాద్వీపం'లోని రాక్షస పక్షులు కళ్ళముందు మెదలడంలో ఆశ్చర్యం లేదు కదా! నిజానికి రాక్షస పక్షులనూ, అవతార్ విహంగాలనూ కూర్చి ముఖచిత్ర కథనం ప్రచురించాలనుకున్నాం – ఫిబ్రవరి సంచికలో. కానీ అప్పటికే ఆ నెల ముఖచిత్రం నిశ్చయింపబడటంతో కుదర్లేదు. సరిగా ఆ సంచిక ప్రింటింగ్‌కు వెళ్లేరోజున దాసరిగారి మరణవార్త అందడంతో మార్చి సంచిక ఆయన స్మృతి సంచికగా వెలువరిస్తూ ఆ కథనాన్ని ప్రచురించాలని నిర్ణయించుకుని అలా ప్రకటించడం జరిగింది. ఈ వార్త నలుగురికీ చేరడంతో స్మృతి సంచిక తయారీకి అభిమానుల నుంచి అనూహ్య స్పందన లభించింది. అవన్నీ క్రోడీకరించి తయారించే పనులు ఒక కొలిక్కి రావడంలో జాప్యం జరిగి ఏప్రిల్ సంచిక కాస్తా మరుగునపడి ఇప్పటికిలా సాధ్యం అయింది.

దాసరిగారి సీరియల్స్‌లో కథానాయకులందరూ సామాన్యంగా రాజులో, రాకుమారులో కాదు. కొన్నింటిలో రాకుమారులున్నా, వారి కన్నా మరొక సామాన్యుడి పాత్ర ముఖ్యమైనదై ఉంటుంది. జాలరి, పశువుల కాపరి, జూదరి లాంటివారు వీరి కథానాయకులు. ఖడ్గవర్మ కన్నా జీవదత్తుడే నాయక లక్షణాలు పుణికిపుచ్చుకున్నవాడు. మొట్టమొదటి సీరియల్ 'తోకచుక్క'లో సేనాధిపతి కథానాయకుడు. తరచిచూస్తే ప్రతీ సీరియల్‌లోనూ మనకీ విషయం స్పష్టంగా అవగతమవుతుంది. చాలా చాలా ఏళ్ళుగా 'ఎందుకిలా?' అన్న ప్రశ్న వెంటాడుతూనే వచ్చింది. చివరాఖరికి సమాధానం దొరికింది. దాసరిగారు వామపక్షీయుడు అని తెలుసుకున్న మీదట 'అవునందుకే ఆయన హీరోలు అలాంటి వాళ్ళు' అనిపించింది. బహుశః ఆ భావజాల సారూప్యమే ఆయన్నీ, కొకుగారినీ అన్నేళ్లు కట్టిపడేసిందేమో అని కూడా తోచింది. ఈ స్మృతి సంచికను 'మేడే'నాడు విడుదల చేయాలన్న సంకల్పానికి ఇది కూడా ఊతమిచ్చింది మరి!

దాసరిగారి సీరియల్స్‌లో పిల్లల, స్త్రీల పాత్రలు అత్యల్పం.

‘కంచుకోట’లోని కాపాలిని పాత్ర చాలా భాగాల్లో కనపడేదీ, ఎక్కువగా మాట్లాడిందీనూ! ఇందుకాయన వ్యక్తిగత జీవిత ప్రభావం ఆయన రచనల మీద ఉందా అన్నది జవాబు దొరకని ప్రశ్న!

చాలా సీరియల్స్‌లో దండకారణ్యం ప్రస్తావన తరచుగా కనబడుతుంది. అక్కడి కోయ జాతుల్లాంటి వారి స్వేచ్ఛా జీవనం కోసం, దుష్టుల దౌర్జన్యాల నుంచి వారిని మంచివాళ్ళు కాపాడ్డానికి పూనుకోవడం చిత్రించడం జరిగింది. ఇది మళ్ళీ దాసరి వారి ముద్రే! ఈనాడు దండకారణ్యం పరిస్థితి అందుకు భిన్నం కాకపోవడం యాదృచ్ఛికమా!?!?

‘భల్లూక మాంత్రికుడు’ సీరియల్‌కి మరో చిత్రకారుడు ‘జయ’ బొమ్మలు వేసారు. ‘చిత్ర’గారి బొమ్మలు లేకపోవడంతో అసంతృప్తికి గురై దాసరిగారు మరో సీరియల్ రాయాలేదన్నది ఒక అనుమానంగా మిగిలిపోయింది. జవాబు దొరకని మరో ప్రశ్న ఇది!

1968లో – “యువ మాసపత్రికకు ఓ బొమ్మల కథ అర్జంటుగా వెయ్యాలోయ్ – రాత నీది బొమ్మలు నావి” అన్నాడు మిత్రుడు ‘చంద్ర’. అప్పటికప్పుడు ‘చందమామ’ కథలాంటి కథ అల్లడం – వేయడం జరిగింది. మనసు పొరల్లో ఎక్కడెక్కడో దాగిన ‘చందమామ’ సీరియల్స్ పాత్రల పేర్ల ప్రభావం ఈ బొమ్మల కథలోని పాత్రల పేర్ల నిర్ణయంలో ప్రభావం చూపిందన్నది వాస్తవం! అందుకే ఆ బొమ్మల కథ ఈ సంచికలో చోటు దొరికించుకుంది.

దాసరిగారికీ, పింగళిగారికీ ఓ సారూప్యం ఉంది. సరళమైన భాష, పొందికైన పదాలు, నాలుక మీద నడయాడే పాత్రల పేర్లు, మాటల గారడీలూ! సరికొత్త పదప్రయోగాలు ఇద్దరిలోనూ చూస్తాం. అందుకే వీరి సీరియల్సూ, వారి చిత్ర సంభాషణా చాతుర్యతా అజరామరాలైనాయి.

ఈ సంచికలో పదమూడు మంది పదమూడు సీరియల్స్ గురించి రాస్తూ మిగతా వాటికన్నా తామెంచుకున్న దాన్లోనే ఎన్నో గుణవిశేషణాలున్నాయని చెప్పారు. అందరికీ అన్నీ ఇష్టమే! అయినా వారెంచుకున్న సీరియల్ వారికి మరికొంచెం ఎక్కువ ఇష్టం అని తేటతెల్లమయింది కదా!

యాభై ఏళ్ళకు పైగా ఒకే సంస్థలో రచనా కార్మికుడిగా పనిచేసి గుప్తంగా ఉండిపోవడం ఒక చారిత్రాత్మక అంశం! అత్యంత ప్రజాదరణ పొంది పత్రికకు ఎనలేని ప్రాచుర్యాన్ని తెచ్చిపెట్టిన సీరియల్స్ రాసిన రచయిత అమావాస్యనాటి చంద్రుడిలా చీకటి మాటున దాగి వున్నా వాటికి బొమ్మలు వేసిన చిత్రకారుడెవరో అందరికీ తెలిసేటట్లు ఆ సంతకం అక్కర్లేని ‘చిత్ర’కారుని సంతకం ప్రతి చిత్రంలోనూ మనకు

*2009 మే మొదటి వారంలో సిహెచ్. వేణుగారు శ్రీ దాసరి సుబ్రహ్మణ్యంగారిని ఇంటర్వ్యూ చేసినప్పుడు అడిగిన ప్రశ్న – స్వదస్తూరీలో ఆయన సమాధానం :*




కనబడుతుంది. ఇద్దరూ ఆస్థాన విద్వాంసులే అయినా రచయిత మాత్రమే తెరమరుగున ఎందుకుండిపోయాడన్నది విక్రమార్కుడు మౌనం వీడ అశక్తుడైన బేతాళుడి చివరి ప్రశ్నలా మిగిలిపోయింది!

చాలా చాలా కాలం తర్వాత ‘చందమామ’ సీరియల్స్ అభిమానులందరికీ ఆ రచయిత గురించి చాలా... చాలా సమాచారం అందుతూ వచ్చింది గత కొన్ని నెలలుగా – ముఖ్యంగా ఆయన తనువు చాలించిన తర్వాత!

చాలా ఏళ్ళుగా కొత్త సీరియల్ ప్రచురణ రాకపోయినా అభిమానులందరికీ ఆ రచయిత మరో కొత్త సీరియల్ ఎప్పుడో ఒకప్పుడు రాయకపోతారా అన్న ఆశ ఉండేది. కానీ జనవరి 27న అది ఇక జరిగేపనికాదని అందరికీ రూఢి అయిపోయింది.

*అంతే!*

ఒక్కసారిగా అభిమానుల గుండెల్లోంచి ఆ రచయిత పట్ల ఉన్న గౌరవాభిమానాలు పెల్లుబికి బహిర్గతం కావడం మొదలైంది. ఆ ఉప్పెన వెల్లువలోంచి తమలో గూడుకట్టుకున్న ఆలోచనలన్నీ అక్షరరూపంలో వరదగోదారిలా కట్టలు తెంచుకుని ప్రవహించసాగేయి. వాటన్నింటినీ ఒక ‘మాయా సరోవరం’లోకి చేర్చే ప్రయత్నమే ఈ న‘చిత్ర’ ప్రత్యేక సంచిక! ఈ సంచిక రూపకల్పనలో ఎందరో ఎన్నో విధాలుగా సహాయ సహకారాలందించారు. అన్నింటినీ మించి ‘పాత’ చందమామ సంచికలు తోడ్పడ్డాయి. అందుకు ‘చందమామ’ యాజమాన్యానికీ, ఈ సంచిక అక్షర శిల్పులకీ పేరుపేరునా కృతజ్ఞతలు!

దాసరిగారి ఇన్ని సీరియల్స్‌లో ఏదెక్కువ ఇష్టం అన్న ప్రశ్నకు ఆయన స్వదస్తూరిలో ఇచ్చిన సమాధానమే నిఖార్సయినదన్నది సర్వజనామోదకరం!

# 'చందమామ' కథల మాంత్రికుడు ఇక లేరు

***'చందమామ'*** కథల మాంత్రికుడు దాసరి సుబ్రహ్మణ్యంగారు కన్నుమూశారు. 1952లో 'చందమామ' చేయి పట్టుకుంది మొదలుగా 54 ఏళ్లపాటు 'చందమామ'లో అవిశ్రాంతంగా పనిచేసి తెలుగు జాతికి, భారతీయ కథల ప్రేమికులకు కథామృతాన్ని మంచిపెట్టడమే కాక, ఆణిముత్యాల వంటి 12 జగమెరిగిన ధారావాహికలను సృష్టించిన 'చందమామ' కథల మాంత్రికుడు ఇక లేరు. ఆయన వయస్సు 88 ఏళ్లు. ఆయన కనుమూసిన వార్తను 'చందమామ' అభిమానులకు, పాఠకులకు చెప్పడానికి తీవ్రంగా విచారిస్తున్నాం.

ఎనిమిది పదుల పైబడి వయసులో కూడా జీవించి ఉండటంపై తనకు తానే సెటైర్ వేసుకుంటూ *'I am overstay here'* అని ఓ ఇంటర్వూలో చెప్పుకున్న సుబ్రహ్మణ్యంగారు జీవితం చివరివరకూ ఆరోగ్యంగానే ఉంటూ ఆస్పత్రుల జోలికి వెళ్లకుండా విజయవాడలో తన అన్న కుమార్తె గోళ్ల ఝాన్సీ ఇంటిలోనే చివరి శ్వాస విడిచారు. ఆయన మరణవార్తను కొడవటిగంటి రోహిణీ ప్రసాద్‌గారికి మెయిల్ చేస్తూ 'ప్రజాసాహితి' సంపాదకులు దివికుమార్‌గారు వ్యాఖ్యానించినట్లుగా తనను ఆసుపత్రిలో చేర్పించడానికి కూడా ఎలాంటి అవకాశం ఇవ్వకుండా దాసరిగారు సునాయాస మరణం పొందారు.

***'చందమామ' కథల మాంత్రికుడు : దాసరి సుబ్రహ్మణ్యం***

దాసరి సుబ్రహ్మణ్యంగారు 29వ ఏట 'చందమామ' పత్రికలో అడుగు పెట్టారు. కథాకల్పనలో, ధారావాహికల రచనా ప్రక్రియలో అసాధారణ ప్రతిభ కలిగిన ఈయన అయిదు దశాబ్దాలపాటు 'చందమామ'లో పనిచేశారు. బాలసాహిత్య రచనలో ఆయన ప్రతిభాపాటవాలను స్వంతం చేసుకోవాలని అప్పటి పత్రికలు తీవ్రంగా ప్రయత్నించినా ఆయన 'చందమామ'కే చివరి వరకూ అంకితమయ్యారు.

చక్రపాణిగారి దార్శనికత, కుటుంబరావుగారి ఒరవడికి 'చందమామ' చిత్రకారుల మంత్రజాలం తోడవటం, మొదట్లో రాజారావు, ముద్దా విశ్వనాథం గార్లు తర్వాత దాసరి సుబ్రహ్మణ్యంగారు తదితర శక్తివంతమైన రచయితల మేళవింపుతో కూడిన 'చందమామ' సంపాదక బృందం దన్ను చందమామకు స్వర్ణయుగాన్ని తెచ్చిపెట్టాయి.

***బాల్యం :***

తెనాలి సమీపంలో చుండూరు రైల్వేస్టేషన్ వద్ద ఉన్న పెదగాజులూరులో దాసరి సుబ్రహ్మణ్యం జన్మించారు. పెద్దగా చదువుకోనందున జన్మదినం గురించిన రికార్డులు నమోదు కాకపోవడంతో తన అక్కగారి వయసు ననుసరించి ఆయన లెక్కగట్టిన ప్రకారం 1922లో ఆయన పుట్టారు. కుటుంబ పెద్దలు 1929లో గాజులూరులో ఉన్న కొద్ది పొలాన్ని అమ్మి రేపల్లె సమీపంలోని కైతేపల్లి గ్రామానికి వెళ్లారు. అక్కడ కూడా పొలాలు సరిగా పండకపోవటంతే 1932 ప్రాంతాల్లో రేపల్లె చేరారు. తర్వాత అక్కడే ఆయనకు వివాహమై ఓ కూతురు పుట్టింది.

అయితే తన జీవితకాలంలో అధిక భాగం ఆయన మద్రాసులో ఒంటరిగానే గడిపారు. 'చందమామ'లో చేరింది మొదలుకుని ఆయన మద్రాసులో ఒకే అద్దె ఇంటిలో యాభై ఏళ్లకు పైగా గడపడం విశేషం.

***'చందమామ' ధారావాహికల వైభవం :***

1954 నుంచి ఈ నాటిదాకా 'చందమామ' పాఠకులు ఎప్పటికీ మరవలేకపోతున్న అద్భుత ధారావాహికల అపరూప సృష్టికర్త దాసరి సుబ్రహణ్యంగారు. 'చందమామ' తొలి సంపాదక వర్గ బాధ్యుడిగా పనిచేసిన రాజారావు(చక్రపాణిగారి బంధువు)గారు రాసిన 'విచిత్ర కవలలు' 'చందమామ'లో తొలి సీరియల్‌గా చరిత్రకెక్కింది. ఈ సీరియల్ ముగిసిన కొన్నాళ్లకే రాజారావుగారు ఆకస్మికంగా మరణించడంతో 'చందమామ'లో తదుపరి సీరియల్ రాసే అరుదైన అవకాశం దాసరిగారి ముందు నిలిచింది.

కె. రాజశేఖర రాజు

దాసరిగారు రాయనున్న 'తోకచుక్క' సీరియల్ కోసం చిత్రాగారు గీసిన చిత్రాలతో ముందు నెలలోనే 'చందమామ'లో ప్రకటన చేయడంతో ఆ సీరియల్‌కు ఎనలేని ప్రాచుర్యం లభించింది. సుబ్రహ్మణ్యంగారి ధారావాహికల వైభవోజ్వల శకం 1954లో అలా మొదలైంది. తన తొలి సీరియల్ రచన 'తోకచుక్క' మొదలుకుని 1978లో 'భల్లూక మాంత్రికుడు' వరకు పాతికేళ్ల పాటు 'చందమామ'లో దాసరిగారి ధారావాహికలు నిరవధికంగా ప్రచురించబడుతూ వచ్చాయి. ఓ కథారచయితకు, బాల సాహిత్య ధారావాహికల రచయితకు ఇంతకు మించిన గుర్తింపు మరొకటి లేదు.

ప్రత్యేకించి.. 1950, 60, 70ల కాలంలో 'చందమామ' పాఠకులు దాసరి వారి సీరియళ్ల మంత్ర జగత్తులో విహరించారు. నాటి తరం వారే కాకుండా 80ల తర్వాత పుట్టిన తరం పిల్లలు కూడా నేటికీ దాసరి వారి ధారావాహికలను మళ్లీ ప్రచురించవలసిందిగా ఒత్తిడి చేసిన కారణంగా 'చందమామ' పత్రికలో ఇటీవల కాలంలో వరుసగా రాకాసిలోయ, పాతాళదుర్గం సీరియళ్లను ప్రచురించడం జరిగింది. 'పాతాళదుర్గం' సీరియల్ త్వరలో ముగియనుండటంతో తదుపరి సీరియల్‌గా దాసరి వారి తొలి ధారావాహిక అయిన 'తోకచుక్క'ను త్వరలో ప్రచురించబోతున్నాము.

***దాసరి వారి 12 ధారావాహికల జాబితా :***

*తోకచుక్క - 1954 ; మకర దేవత -1955 ; ముగ్గురు మాంత్రికులు -1957 ; కంచుకోట - 1958 ; జ్వాలాద్వీపం - 1960 ; రాకాసిలోయ - 1961 ; పాతాళదుర్గం - 1966 ; శిథిలాలయం - 1968 ; రాతిరథం - 1970 ; యక్షపర్వతం - 1972 ; మాయాసరోవరం - 1976 ; భల్లూక మాంత్రికుడు - 1978.*

'చందమామ'లో రంగుల బొమ్మల సీరియల్ అంటే తెలియనివారు ఉండరు. సీరియల్‌కు ఆయన చేసే పరిచయం చివరి పేజీ అయిపోయేంతవరకూ పాఠకుడిని చూపు మళ్లించకుండా చేస్తుంది. మొదటి నుంచి చివరి దాకా సీరియల్ బిగి సడలకుండా చేయడంలో ఆయన చూపించిన నైపుణ్యం అనితరసాధ్యం. వ్యక్తిగత కారణాలతో 1978 తర్వాత ఆయన సీరియల్ రచనలు తనకు తానుగా మానుకున్నారు. అప్పటి నుంచే 'చందమామ'లో సీరియల్స్ ప్రాభవం కనుమరుగవడం ప్రారంభమయిందంటే అతిశయోక్తి కాదు.

1952 నుంచి 2006 వరకు 54 సంవత్సరాల పాటు 'చందమామ' సంపాదకవర్గ సభ్యుడిగా ఉండి, అనారోగ్య కారణంగా పదవీ విరమణ చేసిన దాసరి సుబ్రహ్మణ్యంగారు అప్పటి నుంచి విజయవాడలో తన అన్న కుమార్తె ఝాన్సీగారి ఇంట్లో ఉన్నారు.

చివరి రోజుల్లో వినికిడి సమస్య కారణంగా ఫోన్‌లో తనతో మాట్లాడటం కూడా కష్టమైపోయింది. ప్రత్యక్షంగా కలిసి మాట్లాడి నప్పుడు కూడా స్వరం అస్పష్టంగా ఉండేదని తెలిసింది. దాదాపు 88 ఏళ్లు దాటిన సమయంలో కూడా 'చందమామ' తాజా సంచికలోని కథలు, బేతాళ కథలుపై తన అభిప్రాయం చెబుతూ, మార్పులు సూచిస్తూ ఆయన 'చందమామ'తో పరోక్ష సంబంధం ఉంచుకున్నారు. ఇటీవలి వరకు ప్రింట్ 'చందమామ' అసోసియేట్ ఎడిటర్‌గా ఉన్న బాలసుబ్రహ్మణ్యంగారితో పాతికేళ్ల పరిచయం, ఉద్యోగ సంబంధిత సహవాసం ఆయనకు చివరి రోజుల్లో మిగిలిన సుదీర్ఘ జ్ఞాపకాల్లో ఒకటి.

వైవిధ్య భరితమైన పాత్రలు, అడుగడుగునా ఉత్కంఠ కలిగించే సన్నివేశాలు, ఊహకు కూడా అందని మలుపులు దాసరిగారి ధారావాహికల సహజ లక్షణంగా ఉంటాయి. వసుంధరగారు పేర్కొన్నట్లుగా ఆయన ధారావాహికలలో "*రాక్షసులూ, భూతాలూ, యక్షులూ, నాగకన్యలూ, రెక్కల మనుషులూ, మొసలి మనుషులూ, మరుగుజ్జు దేశస్థులూ, వృశ్చిక జాతివాళ్లూ, ఉష్ట్ర యోధులూ, నరభక్షకులూ, మాంత్రికులూ, తాంత్రికులూ, ఆటవికులూ, అఘోరీలూ మాత్రమే కాకుండా గండభేరుండాలూ, పొలాలు దున్నే సింహాలూ, రథం నడిపే ఏనుగులూ*" కూడా మనకు కనిపిస్తాయి.

ఆధునిక చదువులు పెద్దగా చదువుకోకపోయినప్పటికీ చిన్నతనంలో సోదరుడు వేంకటేశ్వర్లు - ఈశ్వర ప్రభు - ప్రభావంతో చదివిన ప్రాచీన కావ్యాలు, హేతువాద సాహిత్యం దాసరిగారి 'చందమామ' కథలకు హేతువాదాన్ని జోడించాయి. 'చందమామ' తొలినుంచి కూడా మతాలను నిరసించలేదు, ఇజాలకు తావివ్వలేదు కానీ బాలసాహిత్యానికి అత్యవసరమైన హేతువాదానికి ప్రాధాన్యమివ్వడంలో కుటుంబరావు, సుబ్రహ్మణ్యం గార్ల పాత్ర సాటిలేనిది.

అన్నిటికంటే మించి ధారావాహికలలో పాత్రలకు ఆయన పెట్టిన పేర్లు 'చందమామ' పాఠకుల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాయి. కాలశంబరుడు, ధూమకసోమకులు, కాంతిసేన, మహాకలి వంటి చిత్ర విచిత్ర పేర్లతో సాగే ఆయన సీరియల్

పాత్రలు పాఠకుల నోళ్లలో ఇప్పటికీ నానుతూనే ఉన్నాయి.

'చందమామ' సీరియళ్లలోని పాత్రల పేర్లకు పేర్లు పెట్టడం వెనుక నేపథ్యం గమ్మత్తు కలిగిస్తుంది. ప్రాచీన సాహిత్యం బాగా చదివిన దాసరిగారు అమరకోశం, ఆంధ్రనామచంద్రిక వంటి పుస్తకాలలోని పేర్లను ఎన్నుకుని, మార్చి తన సీరియల్ పాత్రలకు పెట్టేవారట. 'చందమామ' సంపాదకవర్గంతో చర్చించి పాత్రలకు తగిన పేర్లను ఎన్నుకోవడంలో ఆయన చేసిన కసరత్తు 'చందమామ' పాత్రలకు శాశ్వతత్వం కలిగించింది.

'చందమామ' పత్రిక విజయాలను, ఒడిదుడుకులను తనవిగా భావించి తీవ్రంగా స్పందించే దాసరిగారు 'చందమామ'లోని ఇతర ఉద్యోగులవలే ఆర్థిక ప్రతిఫలం విషయంలో అల్పసంతోషి. చక్రపాణిగారి తర్వాత ఎక్కువ సంవత్సరాలు 'చందమామ' సంపాదకుడిగా వ్యవహరించిన విశ్వనాథరెడ్డిగారు చూపిన సానుకూల వైఖరి కారణంగా ఈయన చివరి వరకు 'చందమామ'లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పనిచేయగలిగారు.

1982 తర్వాత పాతికేళ్లపాటు 'చందమామ' అసోసియేట్ ఎడిటర్ బాలసుబ్రహ్మణ్యంగారు దాసరిగారి పట్ల చూపించిన సౌజన్యం, ఔదార్యం కూడా ఇక్కడ తప్పక ప్రస్తావించాలి. 'చందమామ'లో అధిక పనిభారాన్ని మోస్తూ కూడా దాసరిగారి స్థానం చెక్కుచెదరకుండా చూడడంలో బాలసుబ్రహ్మణ్యంగారి సహాయం ఇంతా అంతా కాదని చెప్పాలి.

కథల పట్ల ఆయన అంకితభావం, సంపాదకవర్గ సభ్యుడిగా ఆయన పాటించే క్రమశిక్షణ, సహోద్యోగులతో నెరపిన స్నేహం, నిష్కల్మషమైన అభిమానం మాత్రమే కాదు – 'చందమామ' చరిత్రలోనే పాఠకులతో అత్యంత సజీవ, సహజ సంబంధాలను కొనసాగించిన ఏకైక వ్యక్తి దాసరిగారంటే ఆశ్చర్యం కలిగిస్తుంది.

కథ అందిన వెంటనే రచయితలకు కార్డు రాసి అందినట్లు తెలుపడం, ప్రచురణకు వీలుకాని రచనలను తిరుగు స్టాంపులు జతపర్చనివారికి కూడా తిప్పి పంపడం, కాంప్లిమెంటరీ కాపీ, పారితోషికం వగైరాల విషయంలో తనవి కాని బాధ్యతలు కూడా స్వీకరించడంలో దాసరిగారు అసాధారణమైన శ్రద్ధాసక్తులు ప్రదర్శించారు. చివరకు ఆయన నాలుగేళ్ల ముందే 'చందమామ' నుంచి వైదొలిగినా ఈనాటికీ దాసరి సుబ్రహ్మణ్యంగారు, ఇన్‌ఛార్జ్ ఎడిటర్ పేరుతో పాఠకుల ఉత్తరాలు వస్తుంటాయంటే తరాల పాఠకులు, రచయితలు, అభిమానులపై ఆయన వేసిన సహృదయ ముద్ర మనకు బోధపడుతుంది.

ఈ కారణం వల్లే ఎందరో రచయితలు తమ కథలను ముందుగా 'చందమామ'కే పంపేవారంటే అతిశయోక్తి కాదు. తనకు రచన నచ్చినప్పటికీ, సాహిత్యేతర కారణాలతో యాజమాన్యం దానిపట్ల అభ్యంతరం చెప్పినప్పుడు దాన్ని సానుకూల దృక్పథంతో వ్యవహరించిన దాసరిగారు సంబంధిత రచయితలు నిరుత్సాహానికి గురికాకుండా చూసేవారట. రచన బాగున్నప్పటికీ ఇతర కారణాల వల్ల ప్రచురణకు నోచుకోలేదని ప్రత్యేకంగా ఉత్తరం రాసి రచయితలకు సర్దిచెప్పేవారట.

స్కూలు చదువు కూడా పూర్తి చేయలేదన్న మాటే గాని ప్రాచీన సాహిత్యాన్ని ఔపోసన పట్టిన దాసరిగారు హేతువాదిగా, కమ్యూనిస్టుగా మారిన క్రమంలో ఆంగ్లసాహిత్యాన్ని కూడా క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. 'చందమామ'లో పనిచేసినంత కాలం 'ది హిందూ' పత్రికను క్రమం తప్పకుండా తెప్పించుకుని చదివేవారట. 1950 తదనంతర ప్రపంచ రాజకీయ, సామాజిక పరిణామాలపై తన పరిశీలనను వ్యక్తపరుస్తూ ఈయన మిత్రులకు, సమకాలీనులకు రాసిన అమూల్యమైన ఉత్తరాలను ఎవరయినా సేకరించగలిగి ముద్రించగలిగితే ఆయన సామాజిక దృక్పథం ప్రపంచానికి సుబోధకం కావచ్చు.

'చందమామ'లో పేరులేని ఎడిటర్‌గా పాతికేళ్లపాటు కుటుంబరావుగారి ప్రాభవం వెలిగిపోతున్న రోజుల్లోనూ ధారావాహికల రూపంలో 'చందమామ' విజయపతాకను ఎత్తిపెట్టిన అరుదైన రచయిత దాసరి.

అరవై ఏళ్లకు పైగా కథాసాహిత్య ప్రచురణలో కొనసాగుతున్న 'చందమామ'లో ఓ శకం ముగిసింది. 'చందమామ' స్వర్ణయుగానికి కారణభూతులైన సంపాదకవర్గంలో చివరి సభ్యుడు కన్నుమూశారు. 'చందమామ' శంకర్‌గారు మాత్రమే పాత తరంలో మిగిలి ఉన్న ఏకైక మాన్యులు.

చిరస్మరణీయమైన ఆయన స్మృతికి 'చందమామ' అంజలి ఘటిస్తోంది. పత్రికా ప్రచురణలో తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నప్పటికీ, చక్రపాణి, కొకు, దాసరి తదితర మాన్యులు ప్రతిష్టించిపోయిన అత్యున్నత కథా సాహిత్య విలువలను శక్తి ఉన్నంతవరకు కొనసాగిస్తామని 'చందమామ' వాగ్దానం చేస్తోంది.

❖



## శ్రీ దాసరి సుబ్రహ్మణ్యంగారి మృతికి 'చందమామ' ప్రగాఢ సంతాపం

శ్రీ దాసరి సుబ్రహ్మణ్యంగారి కుటుంబ సభ్యులకు నమస్కారం.

సుబ్రహ్మణ్యంగారి ఆకస్మిక మరణవార్త మమ్మల్ని నిర్ఘాంతపర్చింది. ఆయన అస్తమయ వార్త 'చందమామ'కు తీవ్ర విచారకరమైన క్షణం. ఈ విషాదకర క్షణాల్లో ఆయన కుటుంబ సభ్యుల వేదనలో మేం కూడా పాలుపంచుకుంటున్నాము.

దాసరి సుబ్రహ్మణ్యంగారు 'చందమామ'లో 54 ఏళ్లపాటు సంపాదకవర్గ సభ్యుడిగా నిరవధికంగా పనిచేశారు. కథల పట్ల అంకిత భావం, సంపాదకవర్గ సభ్యుడిగా పాటించిన క్రమశిక్షణ, సహోద్యోగులతో నెరపిన స్నేహం, నిష్కల్మషమైన అభిమానం కలిసిన స్నేహశీలి ఆయన. ఆది నుంచి చివరి దాకా ఆయన 'చందమామ'లో వివాదరహితుడు.

'చందమామ' ధారావాహికల ద్వారా లక్షలాది మంది భారతీయ బాలబాలికల ఊహా ప్రపంచాన్ని ఆయన వెలిగించారు. దేశంలోని పిల్లలు పెద్దలందరికీ ఎంతో ఇష్టమైన పాత్రలను తన కథల్లో సృష్టించారు. పిల్లలతో పాటు పెద్దల మనస్సులను కూడా మంత్ర జగత్తులో విహరింపజేసి, ఓలలాడించిన రమణీయ కథాకథన శైలి ఆయన స్వంతం.

వ్యక్తిగతంగా, కథారచనాపరంగా ఆయనకు సాటిలేరు. ఆయన మరణంతో మీతో పాటు భారతీయ పిల్లలందరూ 'చందమామ' జానపద ధారావాహికల సృష్టికర్తను కోల్పోయినట్లుగా మేం భావిస్తున్నాం. ఆయన లేని లోటు మీకూ, 'చందమామ'కు కూడా ఏ రకంగానూ తీర్చలేనిది. మీరు బాధ నుంచి బయటపడాలని, నిబ్బరంగా ఉండాలని కోరుకుంటున్నాం.

కుటుంబం ఓ మంచి వ్యక్తిని, భారతీయ పిల్లలు ఓ మంచి కథారచయితను కోల్పోయిన ఈ విచారకరమైన క్షణంలో దాసరిగారి మృతి పట్ల 'చందమామ' తన ప్రగాఢ సంతాపం తెలుపుతోంది. ఈ విషాదం నుంచి మీరు కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం.

ఆయన మృతి పట్ల 'చందమామ' యావన్మంది కుటుంబ సభ్యులమూ తీవ్రవిచారం వ్యక్తంచేస్తున్నాము. దాసరి సుబ్రహ్మణ్యంగారి కుటుంబ సభ్యులు, సోదరుడి కుమార్తె శ్రీమతి గోళ్ల ఝాన్సీగారు ఈ విషాదం నుంచి కోలుకోవాలని ఆశిస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాము.

ప్రశాంత్ ములేకర్

సీ.ఈ.ఓ. – 'చందమామ'

# పాతికేళ్ళ సాహచర్యం

"అందరూ పెద్దవారు. ఒక కుటుంబంలా నడుచుకో వలసి వుంటుంది" అన్నారు విశ్వంగారు నేను 'వనిత' నుంచి 'చందమామ'లో చేరిన తొలిరోజు.

అక్కడున్న వారందరూ మూడు నాలుగేళ్ళుగా నేను ఎరిగిన వాళ్ళే. ముఖ్యంగా దాసరి సుబ్రహ్మణ్యంగారు 'వనిత'లో నేను రాసిన వ్యాసాలను చదివి అప్పటికప్పుడు అభిప్రాయాలు చెప్పేవారు. అలా ఆయన ఒకనాడు నాతో, "నదులలో ఓషధీ మూలికలతో పాటు పాములు, తేళ్ళు, జర్రులు కూడా కొట్టుకువస్తాయి సార్?" అన్నారు.

'మన దేవాలయాలు' శీర్షికన 'కొల్లూరు మూకాంబిక' ఆలయం గురించి రాస్తూ, అక్కడి నది పవిత్రతను గురించీ, ఔషధ గుణాలను గురించీ నేను రాసిన దానిమీద మెత్తటి చురక అది! నవ్వి ఊరుకున్నాను.

"నేనేదో వ్యాసాలు, కవితలు రాసుకుంటూ ఉన్నవాణ్ణి. కథల పత్రిక అయిన 'చందమామ'కు ఎలా పనికివస్తాను!" అని అనుమానం వ్యక్తం చేసినప్పుడు, "మీరు పనికివస్తారా లేదా అని చెప్పవలసింది మేము – మీరు కాదు" అంటూ ఆప్యాయంగా చేరబిలిచి బాధ్యతలు అప్పగించారు ఆయన.

'చందమామ'లో కథల ఫైనల్ సెలక్షన్ 'విశ్వం'గారిదే! ఆయన సూచించే మార్పులు చేర్పులతో సుబ్రహ్మణ్యంగారు కథలను తిరగరాసేవారు. అనువాదాలు, ఆర్టిస్టుల చేత బొమ్మలు వేయించడం, ఇతరత్రా పనులు నేను చూసుకునే వాణ్ణి. ఇద్దరూ కలిసి ప్రూఫులు దిద్దుకునేవాళ్ళం. తాతయ్యగారు – అంటే శ్రీ ముద్దా విశ్వనాథంగారు – కోరిన సాయం అందిస్తూ, కరస్పాండెన్స్ చూసుకునేవారు. ఇదీ ఎనభై రెండులో 'చందమామ' సంపాదకవర్గం పనిచేసే తీరు!

నేను రాసిన వాటిని కంపోజింగ్‌కు పంపే ముందు సుబ్ర హ్మణ్యంగారికి చూపించేవాణ్ణి. ఏవైనా పదాలు మారిస్తే బావుంటుందనిపిస్తే వాటి కింద పెన్సిల్ గీత పెట్టేవారు. విశ్వంగారిది కూడా అదే పద్ధతి.

అవసరంకొద్దీ నేనెప్పుడైనా కథగాని, బేతాళ కథ గాని రాస్తే వాటిని చదివాక, "మీరు నెలకో బేతాళ కథ రాయాలి" అనేవారు సుబ్రహ్మణ్యంగారు.

ఆయన రాసేప్పుడు మరీ నిదానంగా రాసేవారు. ఆ మాటే ఓసారి అంటే, "అవును, రాసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి మరీ రాస్తాను. ఘోరచిత్తు, రణచిత్తు, చిత్తు మన పద్ధతి కాదు" అన్నారు.

పరిచయమైన తొలి రోజుల్లో ఒకనాటి సాయంకాలం, "ఎవరైనా సరే తాము ఎంపిక చేసుకునే రంగంలో ప్రథమ ములుగా ఉండడానికి ప్రయత్నించాలి" అన్నారు.

ఆఫీసుకు రచయితలు, మిత్రులు వచ్చినప్పుడు "మా కొలీగ్ బాలుగారు" అంటూ పరిచయం చేసేవారు.

నాకు తమిళం వచ్చునని తెలియగానే ఒకనాడు స్వయంగా వెంటబెట్టుకుని వెళ్ళి క్రాంతి ప్రెస్ ధనికొండ శ్రీధర్‌గారికి పరిచయం చేశారు. నేను పలు అనువాద రచనలు చేయడానికి ఆ పరిచయం దోహదం చేసింది.

మంచి కవిత్వమంటే ఇష్టమేగాని, యతిప్రాసలతో సరిపెట్టు కునే భావకవితలంటే ఆయనకు పరమ చిరాకు. నేను అడపాదడపా ఆలిండియా రేడియోకు రాసే కవితల్ని ముందు ఆయనకు చూపేవాణ్ణి. ఆయన చదివారంటే నాలో ధైర్యం పెరిగేది. సాయంకాలం సరవణాలో టిఫిన్ చేస్తూ, "అంట

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**అంగేరి బాలసుబ్రహ్మణ్యం**




**కుం**డలినీ ద్వీపరాజు, చిత్రసేనుని చేతికి ఎముక లేదు. ప్రజలు సుఖంగా ఉండాలని పన్నులు సగానికి సగం తగ్గించారు. అడిగిన వాళ్ళకల్లా ధానధర్మాలు చేశారు. ఫలితం – ధనాగారం ఒట్టిపోయింది. పరిపాలనే ప్రశ్నార్థకంగా మారింది.

ధనాగారం తిరిగి నింపడానికి అనేకమంది అనేక సలహాలిచ్చారు. ఏవీ చిత్రసేనుడికి రుచించలేదు. సేనాధిపతి సమరసేనుడు రాజుకు ఒక మార్గాన్ని సూచించాడు. అది... పెద్ద సైన్యంతో ఇతర ద్వీపాల మీద దాడి వెళ్ళి వాళ్ళ ధనాగారాలను కొల్లగొట్టడం. అది యుక్తియుక్తమైన రాజధర్మమే కాబట్టి రాజుకు నచ్చింది. సమరసేనుడు పెద్ద ఎత్తున సేనలను సమాయాత్త పరచుకొని ఓడలలో బయలుదేరడానికి సిద్ధమయ్యాడు.

అంతలో దక్షిణ దిక్కున తోకచుక్క కనబడింది.

“అశుభం అశుభం... ప్రయాణం నిలుపు చేయించండి” అన్నాడు ఆస్థాన దైవజ్ఞుడు.

“ఎవరైనా నవ్విపోతారు ఇటువంటి అర్థంలేని పిచ్చి నమ్మకాలు వింటే! మన సైనకులా చండప్రచండులు! వారిని ఏమి చేయగలదు తోకచుక్క” – వ్యధికరించాడు సమరసేనుడు.

తోకచుక్కను చూస్తూ ఓడలు దక్షిణ దిక్కుకు సాగిపోయినై.

❖ ❖ ❖

ఇది ‘తోకచుక్క’ సీరియల్ మొదటి భాగం. ‘తోకచుక్క’ ‘చందమామ’ 1954 జనవరి సంచికలో మొదలైన మొట్టమొదటి రంగుల బొమ్మల సీరియల్. 1947 జూలైలో ప్రారంభించబడింది మొదలు దినదిన ప్రవర్ధమానమౌతున్న ‘చందమామ’ ఈ సీరియల్ ప్రారంభించగానే పదహారు కళల సమాహారమైన పూర్ణచంద్ర బింబమైన పదహారణాల తెలుగువారి కిష్టమైన పత్రికైంది.

అంతవరకూ ‘చందమామ’లో వస్తున్న బాలనాగమ్మ, రత్నకిరీటం, అపూర్వసౌధం, విచిత్ర కవలలు వంటి సీరియల్స్‌కు భిన్నంగా ‘తోకచుక్క’ సీరియల్ రావటంతో ‘చందమామ’ పై ఆదరణ ఎన్నోరెట్లు పెరిగింది. అందుక్కారణం –

*అందమైన రంగుల బొమ్మలు!*

*అద్భుతమైన కథ!!*

*ఆసక్తికరమైన కథనం!!!*

కథ ముందు ముందు ఏం జరుగనుందోనని ఉత్కంఠతో మరుసటి నెల వరకూ చకోర పక్షుల్లా ఎదురు చూడటం ఆ కాలంలో ‘చందమామ’ను చదివిన పెద్దలందరికీ అనుభవైక వేద్యమే!

*.....దక్షిణ దిశగా బయలు దేరిన ఓడలు కొద్దిసేపు మాత్రమే ప్రశాంతంగా ప్రయాణించినై. క్షణాలలో మబ్బుపట్టి వాతావరణం ప్రళయ భీకరంగా మారి పెద్ద తుపానుగా పరిణమించింది. ఆ రాత్రి వాళ్ళకు కాళరాత్రే అయ్యింది. పోగా, చిన్న చిన్న నౌకలన్నీ ముక్కలు ముక్కలై చాలామంది చనిపోగా మిగిలిన సైనికులతో సమరసేనుడు ఒక విచిత్ర దీవి చేరాడు.*

*నిజంగా అది విచిత్రదీవే! మంత్రాల దీవి. అగ్నిపర్వతాల*

**పరిచయం - విశ్లేషణ : దాసరి వెంకటరమణ**




దీవి. భూకంపాల దీవి. చిత్రవిచిత్రమైన అసాధారణ పరిమాణం కలిగిన క్రూరమృగాల దీవి.

అక్కడ పరస్పర విరోధులైన ఇద్దరు మాంత్రికులు – ఒకడు ఏకాక్షి, మరొకడు చతుర్నేత్రుడు. గాలిలో తేలే భయంకర కంకాళం, కాళభుజంగం అనబడే చాలా పొడవైన పాము ఏకాక్షి అనుచరులైతే.. మానవ భాష మాట్లాడే ఉలూకం, అతివేగంగా చరించే నరవానరం చతుర్నేత్రుడి అనుచరులు.

ఆ మాంత్రికులనూ, వారి అనుచరులనూ, వారి పోరాటాలనూ చూసిన సమరసేనుడికీ, సైనికులకు పై ప్రాణాలు పైనే పోయినంత పనౌతుంది. ధనాగారాలను కొల్లగొట్టడంమాట అటుంచి అక్కడ నుంచి ప్రాణాలతో బయటపడితే చాలు అనుకుం టున్న దశలో ఆ మాంత్రికుల మాటల ద్వారా కొన్ని కొత్త విష యాలు తెలుస్తవి.

ఆ దీవికి దూరంగా సముద్రం మధ్యలో సగం మునిగివున్న నావ. నావ నిండా ధనరాశులు. నావను కాపలా కాస్తున్న నాగకన్య.

ఆ నావ చాలా సంవత్సరాల క్రితం.. శమనద్వీప రాజైన శాక్తేయుడిది. అందులోని ధనరాశులు శాక్తేయుడు వివిధ ద్వీపాలను దోచుకొని వెండి బంగారాలతో చండి ఆలయం కట్టాలని తన ద్వీపానికి తరలిస్తున్నది. (దోపిడీకి గురికాబడిన ద్వీపాల్లో కుండలినీ కూడా ఉంది). మృత్యులోయలోని, శిథిలనగరం. అందులో ఏనుగుల వనంలోని విషవృక్షానికి వంద గజాల దూరంలో గల మృతవీరుల సమాధి క్రింద గురుద్రోహి అస్థిపంజరంలో దాచబడిన శాక్తేయుడి త్రిశూలం సంపాదించిన వాడికి ఆ నావ, నాగకన్య సొంతమవుతై. అంతే కాదు యావత్ ప్రపంచం పాదాక్రాంతమౌతుంది.

ఏకాక్షి దుర్మార్గుడు. చతుర్నేత్రుడు సాధుస్వభావి. సమరసేనుడికి చతుర్నేత్రుడితో స్నేహం కలిగాక ఆ దీవిలోంచి ప్రాణాలతో బయట పడటమేకాదు, ఆ ధనరాశులున్న నావను కూడా కుండలినీ ద్వీపం చేర్చగల అవకాశం కనిపించింది. అయితే అందుక్కావలసింది కాస్త గుండె నిబ్బరం, కష్టాలను సహించే శక్తి. కాని అదంత సులభం కాదని అతడికి అర్థమైంది.

అక్కడ ఆ నావ కోసం – త్రిశూలం కోసం వెదికే వాళ్ళు ఆ మాంత్రికులు కాక మరో ఇద్దరున్నారు. వాళ్ళు ఒకడు

(ఇలాంటి మరో పన్నెండు సీరియల్స్ మీద ప్రత్యేక రచనలు, మరెన్నో విశేష రచనలను పత్రికలో చదవండి)

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.

# దాసరి సుబ్రహ్మణ్యం

## బొమ్మాక్షరాలు

మన తెలుగు సాహిత్యంలో అనేకమంది ప్రముఖ రచయితలు, అనేకానేక పాత్రలను సృష్టించారు. ఆ పాత్రలలో రూపావిష్కరణం ఎన్నింటికి జరిగింది అని తరచి చూస్తే మనకు ప్రముఖంగా కనపడేది, ముళ్ళపూడివారి బుడుగు. కాని బుడుగు ఒక చిచ్చరపిడుగు అయిన పిల్లవాడి పాత్ర సృష్టించినది ముళ్ళపూడి వెంకటరమణగారైతే, ప్రాణప్రతిష్ఠ బాపూగారి చేతిలో జరిగింది. మరికొద్దిగా ఆలోచిస్తే, మనకు తట్టేది మరి రెండు మూడు పాత్రలు. అవి గురజాడవారి గిరీశం, మొక్కపాటివారి పార్వతీశం. ఈ రెండు పాత్రలకు కూడా బొమ్మరూపకల్పనం చేసినది బాపూగారే. 'ఓ ఫైవ్ ఉందా?' అంటూ మన వెంటపడే ముళ్ళపూడి వారి 'అప్పారావు' కూడా తరచూ కనపడుతుంటాడు. అదీ బాపూగారి సృష్టే!

కాని, అలనాటి విశ్వనాథవారి ధర్మారావుకు బొమ్మ లేదు. చలంగారు అద్భుతంగా సృష్టించిన మహిళా పాత్రలకు బొమ్మల్లేవు. 'మైదానం' రాజేశ్వరి ఎలా ఉంటుంది? - ఊహించుకోవటమే తప్ప, మన ఊహకు అందంగా బొమ్మనేది లేదు. కొడవటిగంటి సృష్టించిన సీతక్క ఎలా ఉంటాడు? అనేక సిద్ధాంతాలను చెప్పేసిన 'సూరి' ఎలా ఉంటాడు? - తెలియదు! ఇలా చెప్పుకుంటూపోతే పాలగుమ్మి పద్మరాజు, మధురాంతకం రాజారాం, గోపీచంద్ వంటి ప్రముఖ రచయితల పాత్రలకు బొమ్మలు లేవు. ఉన్న అట్టమీద బొమ్మ కోసం చిత్రించిన చిత్రాలే తప్ప వివిధ దశల్లో, కోణాల్లో ఆ పాత్రల రూపగుణాలన్నా విన్యాసాలను వివరించే బొమ్మలు లేవు.

కాని మన దాసరివారి అదృష్టం! ఆయన వ్రాసిన ధారావాహికలను తలుచుకుంటేనే మన మనోఫలకాల్లో ఆయా పాత్రల రూపాలు తళుక్కుతూ మెరుస్తాయి - మనసును మురిపిస్తాయి. చిత్రాగారి చేతిలో రూపుదిద్దుకున్న ఆ పాత్రలన్నీ మనకు ఎంతగానో అలరిస్తాయి.

దాసరి పాత్రలను చిత్రాగారి బొమ్మలలో సజీవంగా చూసిన ఆనందంలో, ఉత్సాహంలో, ప్రేరణతో, 'ఆ బొమ్మలతోనే, దాసరి సుబ్రహ్మణ్యంగారి పేరు వ్రాస్తే' అన్న ఆలోచనకు బొమ్మాక్షర రూపమే ఇక్కడ మీరు చూస్తున్నది.

మీకు ఈ 'బొమ్మాక్షరాలు' కావాలంటే - పేరులోని బొమ్మలను మరింత విస్పష్టంగా చూడాలనుకుంటే - మీ కోరికను ఈ కింది 'ఈ మెయిలు'కు పంపండి. తక్షణం మీకు అందిన అక్షరాలను ఎంతో పెద్దవిగా చేసుకుని చూసి ఆనందించవచ్చును.

sivaramaprasadkappagantu@gmail.com

- శివరామప్రసాదు కప్పగంతు (బెంగుళూరు - భారత్ నుండి)

(చిత్రాగారి బొమ్మలన్నీ చందమామ వారి సౌజన్యంతో)